ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 06.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు కోటి రూపాయిల బీమా పథకాన్ని వర్తింపచేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.
2. రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.
3. దేశ భవిష్యత్తును నిర్మించడంలో సరస్వతి శిశు మందిర్ పాత్ర కీలకమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.
4. ప్రజల అవసరాల మేరకు రాష్ట్రంలో కొత్త అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతోందని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

-----------------------

**సింగరేణి:**

రాష్ట్రంలోని విద్యుత్ పంపిణీ సంస్థలు, ఇతర సంస్థల ఉద్యోగులకు కోటి రూపాయిల బీమా పథకాన్ని వర్తింపచేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈ రోజు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సింగరేణి ఉద్యోగుల సంక్షేమం విషయమై పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇచ్చారు. సింగరేణి పరిధిలోని ప్రాంతీయ ఆసుపత్రుల్లో ఈ ఏడాది మార్చి నాటికి ఖాళీగా ఉన్న డాక్టర్లు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందనీ పేర్కొన్నారు.

**(Soundbyte-DyCM)**

ఖాళీ స్థలాల్లో విశ్రాంత ఉద్యోగులు ఇండ్లు నిర్మించుకునేందుకు స్థలాలను కేటాయించే విషయాన్ని బోర్డులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ సవాళ్ల మధ్య సింగరేణి సంస్థ మనుగడను కాపాడుకోవడమే ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. సింగరేణిలో అమలు చేస్తున్న ఈ కోటి రూపాయల బీమా పథకాన్ని, విద్యుత్ డిస్కంలలో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**MSL**

-----------------------------

**ఎలక్ట్రిక్ వాహనాలు**

రాష్ట్రంలో కాలుష్యాన్ని తగ్గించేందుకు, ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ ప్రభుత్వం ఉపయోగించే వాహనాల్లో కూడా 20 నుండి 30 శాతం ఎలక్ట్రిక్ వాహనాలు ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో 9 వేలకు పైగా బస్సులు ఉన్నాయని తెలిపారు. PM-e Drive పథకం కింద ప్రస్తుతం 500 ఎలక్ట్రిక్ బస్సులు తిరుగుతున్నాయని, మరో 2 వేల 8 వందల బస్సులు దశల వారీగా తీసుకొస్తామన్నారు. ప్రధాన పట్టణాలన్నిటిలో వీటిని నడపాలని ప్రతిపాదించినట్లు చెప్పారు. రాష్ట్రంలో కార్యాలయాలు, గ్రేటర్ కమ్యూనిటీ హాల్ లు, విద్యాలయాల వద్ద కూడా చార్జింగ్ స్టేషన్ లను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. RTCలో ప్రయాణికుల సౌకర్యం, కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ ప్రాధాన్యతగా పనిచేస్తున్నట్లు మంత్రి వివరించారు.

**(Sound Byte- Ponnam)**

**MSL**

--------------------------

**మహాలక్ష్మి పథకం**

రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీకి డిమాండ్ పెరిగిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అసెంబ్లీలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సరిపడా బస్సులు నడపాలని, యాదగిరిగుట్ట డిపోకు మరిన్ని ఎలక్ట్రికల్ బస్సులు కేటాయించాలని కోరారు. పాఠశాలలకు సెలవులు ఉన్నప్పటికీ బస్సు సేవలు కొనసాగించాలని సూచించారు. యాదగిరిగుట్ట కొండపైకి వెళ్లే బస్సుల్లో కూడా మహిళలకు మహాలక్ష్మి పథకం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

**పీటీసీ యాదాద్రి భువనగిరి**

-----------------------

**ప్రగతి**

సానుకూల పాలన, సకాలంలో ప్రాజెక్టుల అమలు కోసం ప్రధానమంత్రి ప్రారంభించిన ప్రతాష్టాత్మక వేదిక ప్రగతి 50వ సమావేశాన్ని పూర్తి చేసుకుని కీలకమైన మైలురాయిని చేరుకుంది.

2015లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఈ వేదిక పాలనా విధానంలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. ప్రధానమంత్రి స్వయంగా సమీక్షించడం ద్వారా... కీలక మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, ప్రజా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడానికి, పరిష్కరించడానికి ఇది వీలు కల్పిస్తోంది.

కేంద్రం, రాష్ట్రాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలను ఒకే డిజిటల్ వేదికపైకి తేవడం ద్వారా 'ప్రగతి' సహకార సమాఖ్య స్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది. గత దశాబ్ద కాలంలో నిర్ణయాలను వేగవంతం చేయడం, ప్రాజెక్టుల ఆలస్యానికి కారణమయ్యే సమస్యలను పరిష్కరించడం, బలమైన జవాబుదారీతనాన్ని పెంపొందించడంలో ఇది ఎంతగానో సహాయపడింది. ఇది కేవలం పర్యవేక్షణ సాధనంగా మాత్రమే కాకుండా, పాలనా సంస్కరణలకు కేంద్ర బింధువుగా మారింది.

**NSD**

-----------------------

**బండి సంజయ్**

దేశ భవిష్యత్తును నిర్మించే మౌన కర్మాగారం సరస్వతి శిశు మందిర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లోని హౌజింగ్ బోర్డు కాలనీలోని సరస్వతి శిశు మందిర్ లో రెండు రోజుల పాటు నిర్వహించే ఆటల పోటీల (ఖేల్ ఖుద్) ప్రారంభ కార్యక్రమానికి బండి సంజయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానవీయ విలువలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.

**పీటీసీ - కరీంనగర్**

-------------------------------

**అగ్నిమాపక కేంద్రాలు**

ప్రజల అవసరాల మేరకు కొత్త అగ్నిమాపక కేంద్రాలను మంజూరు చేసే ప్రక్రియ కొనసాగుతుందని రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తరఫున సమాధానం ఇస్తూ, ఇటీవలి కాలంలో 58 కొత్త అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటయ్యాయనీ, ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని కేంద్రాలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భవన నిర్మాణ విధానం మారుతున్న నేపథ్యంలో 18 అంతస్తుల పైగా ఉన్న నిర్మాణాల కోసం మిషనరీ ప్రాసెస్ లో ఉందన్నారు. గేటెడ్ కమ్యూనిటీ, ఆసుపత్రులు పరిశ్రమలు, విద్యాలయాలు ఫైర్ సేఫ్టీ పై 13వేల పైగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

**MSL**

-------------------------

**నో హెల్మెట్- నో పెట్రోల్**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా నల్గొండ జిల్లాలో హెల్మెట్ వినియోగాన్ని తప్పనిసరి చేస్తున్నామని జిల్లా పోలీసు సూపరిండెంట్ శరత్ చంద్ర పవార్ తెలిపారు. దీనికోసం నో హెల్మెట్- నో పెట్రోల్ అనే నినాదాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పెట్రోల్ బంక్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి హెల్మెట్ ఉంటేనే పెట్రోల్ ఇచ్చేలా సూచనలిచ్చామని తెలిపారు.

**బైట్ - పోలీసు సూపరిండెంట్ శరత్ చంద్ర పవార్**

**పిటిసి నల్లగొండ జిల్లా**

------------------------------------

**యూరియా బుకింగ్**

రైతులు ఇంటి నుండే యూరియా బుకింగ్ చేసుకోవచ్చని, దీని కోసం యూరియా బుకింగ్ యాప్ ను సద్వినియోగం చేసుకోవాలని, రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు సూచించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా, చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో యూరియా యాప్ పై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.....

**బైట్ దుర్గరాజు**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**-----------------------**

**సైబర్ నేరాలు**

ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసిఫాబాద్ ఎస్సై కమలాకర్ అన్నారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులను తెరవకూడదని,

ఓటీపీలు ఎవరికి చెప్పకూడదని సూచించారు. అప్రమత్తంగా లేకుంటే డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. నూతన అప్లికేషన్ వినియోగించేటప్పుడు ఒకటికి రెండుసార్లు సరి చూసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైనట్లు గుర్తించిన వెంటనే 1930 కు లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.

**ఆసిఫాబాద్ జిల్లా పిటిసి**

--------------------------

**భేటీ బచావో భేటీ పడావో...**

సమాజంలో ఆడపిల్లల పట్ల వివక్షను తొలగించి, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడమే బచావో భేటీ పడావో పథకం ముఖ్య ఉద్దేశమని సూర్యాపేట జిల్లా కో-ఆర్డినేటర్ చైతన్య అన్నారు. సూర్యాపేట జిల్లా  జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో 'బేటీ బచావో - బేటీ పడావో'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాల్య వివాహాలను అరికట్టాలని, ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించారు.

**పీటీసీ నల్లగొండ జిల్లా**

--------------------------